పరిసరాలల శుభ్రతే ప్రగతికి తొలిమెట్టు

- ఊరువాడ 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'
- కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు


రామాపురం: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది


నందలూరు: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది

సిద్దవటం: పరిసరాల శుభ్రతే ప్రగతికి తొలిమెట్టు అని ఎంపీడీఓ ఫణిరాజకుమారి అన్నారు. సిద్దవటం గ్రామ పంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సిద్దవటం ప్రధాన బస్టాండు సమీపంలోని చెత్తా చెదారాలను తొలగించి శుభ్రం చేశారు. సిద్దవటం మండలాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రజలు తమ నివాస గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ నాగరాజు, సిద్దవటం పంచాయతీ కార్యదర్శి రాజేష్, హరిత పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట: స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఏఓ, విస్తరణ అధికారి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వద్దకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ దినేష్, విస్తరణ అధికారి ముత్తయ్య, ఏపీఎం సుబ్బ లక్ష్మమ్మ, ఏపీఓ శ్రీనివాసులు, మండల సర్వేయర్ శ్రీరాములు, ఆర్ఐ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ర్యాలీ

చిట్వేలి: స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీపీ కార్యాలయం నుంచి పాతబస్టాండ్ కూడలి వరకు మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ ఉప సర్పంచ్ చౌడవరం ఉమా మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ మోహన్, తహసీల్దార్ మోహన్ కృష్ణ, ఏపీఓ చంద్రకళ, గ్రేడ్-1 పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం అధికారులు, నాయకులు ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు, నాయకులు ,రాల్యీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్ర, అధికారులు, మాజీ సర్పంచ్ నాగేశ్వరనాయుడు, శివప్రసాద్‌రెడ్డి, శివ ప్రసాద్, వేణు పాల్గొన్నారు.

గాలివీడు : పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం అందరి బాధ్యత అని ఎంపీడీఓ జవహర్‌బాబు పేర్కొన్నారు. శనివారం సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డితో కలసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. గాలివీడు పట్టణంలో పలు శాఖల సిబ్బందితో కలసి బస్టాండ్ ఆవరణంలో మనవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఉపాధి, సచివాలయం, వెలుగు పారిశుద్ధ్య, రెవెన్యూ, ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

ఓబులవారిపల్లె: పరిసరాల శుభ్రత పాటించడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ మల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీధర్ రావు, ఎంపీడీఓ మల్‌రెడ్డి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీధర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి మండల కేంద్రం వరకు ర్యాలీలు నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నందలూరు: గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ రాధాకృష్ణ, తహసీల్దార్ అమర్నాథ్ పేర్కొన్నారు. మండలంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో శనివారం పారిశుద్ధ్య పనులు, మానవహారాలు, అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

లక్కిరెడ్డిపల్లి: మండలంలోని మద్దిరేవుల గ్రామంలోని కస్బా ఈడిగపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్, సున్నం మిశ్రమం వెదజల్లి ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా ఉండేందుకు పరిశుభ్రతే ప్రధానమని, వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది నందినీ, లావణ్య, విజయకుమారి, ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌పై ర్యాలీ

రామాపురం: స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌పై మండల అధికారులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో ఎంపీడీఓ జాషువ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది, ఉపాధి ఏపీఓ , ప్రజల ఆధ్వర్యంలో వెలుగు ఏపీఎం దేవయాని , ఉపాధి, వెలుగు సిబ్బందితో కలిసి మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత శుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, వెలుగు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినట్లు ఎంపీడీఓ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వీధులను శుభ్రపరచడంతో పాటు కాలువలలో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని ఏరివేశారు. మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వెలుగు సిబ్బంది, ఉపాధి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, ఎన్‌జీఓలు, వైద్య సిబ్బంది, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పారిశుద్ధ్య పనులు

గాలివీడు: గాలివీడు పట్టణంలోని పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, గండిమడుగు శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఈఓ కొండారెడ్డి ఆదేశాల మేరకు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ పరిసరాల్లో చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. కమిటీ సభ్యులు వీరారెడ్డి, పవన్ కుమార్, మణి కుమార్, హరిక్రిష్ణ, రమేష్ పాల్గొన్నారు.

పెనగలూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ విజయారావు అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం మండల వ్యాప్తంగా నిర్వహించారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి (జగదాంబసెంటర్) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై.జోగేంద్ర తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగంగా రాయచోటి పట్టణం మాసాపేటలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. సీఐ హిమబిందు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.


ఓబులవారిపల్లె: పారిశుద్ధ్య పనులు చేపడుతున్న ఎంపీడీఓ, తహసీల్దార్


పుల్లంపేట: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజలు


రాయచోటి పట్టణం మాసాపేట మండల పరిషత్ పాఠశాల పరిసరాలను శుభ్రం చేస్తున్న ఏఈఎస్ జోగేంద్ర, సిబ్బంది

క్లుప్తంగా

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష


పరీక్షను తనిఖీ చేసేందుకు వచ్చిన తహసీల్దారు

సిద్దవటం: మండల కేంద్రమైన సిద్దవటంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని సెంట్రల్ లెవల్ అబ్జర్వర్ గాయత్రి దేవి, పరీక్ష చీఫ్ శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నవోదయ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశం కోసం సిద్దవటం, ఒంటిమిట్ట, అట్లూరు మండలాలకు చెందిన 163 మంది విద్యార్థులు జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ పరీక్షకు 163 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షను సిద్దవటం ఇన్‌చార్జి తాహసీల్దారు మాధవీలత తనిఖీ చేశారన్నారు.

ఎయిడ్స్‌ను తరిమికొడదాం


మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి

రాయచోటి (జగదాంబసెంటర్): ఎయిడ్స్‌ను తరిమికొడదామని, ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాయచోటి ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి పిలుపునిచ్చారు. పీసీఎస్ఎస్ - టీఐ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, ట్యాక్సీ డ్రైవర్లకు శనివారం రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రోడ్డు భద్రతా మాసం సందర్భంగా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీసీఎస్ఎస్ ప్రాజెక్టు మేనేజర్ టి. స్వాతి ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది.. ఎలా వ్యాపించదు. ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలను క్లుప్తంగా వివరించారు. ట్రాఫిక్ పోలీసులు, పీసీఎస్ఎస్ పవన్‌కుమార్, ఓఆర్‌డబ్ల్యూ విజయలక్ష్మి, పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

సంబేపల్లె : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ ముద్రించిన క్యాలెండర్‌ను అన్నమయ్య జిల్లా సచివాలయాల ఫెడరేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రామచంద్ర ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగల సమస్యలపై నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం సంజీవ రాజులు, ఏఓ కిషోర్ నాయక్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రమదానం


పిచ్చి మొక్కలు తొలగిస్తున్న యువకులు

రైల్వేకోడూరు అర్బన్: మండలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయం, భుజంగేశ్వర ఆలయంలో శనివారం ఈఓ కొండారెడ్డి ఆధ్వర్యంలో భక్తులు, యువకులు ఆలయ ప్రాంగణాలను శుభ్ర పరిచి, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాలతో పాటు స్థానిక ఆలయాలను మనందరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

దేవరెడ్డు మృతి


దేవరెడ్డుకు నివాళి అర్పిస్తున్న యధుభూషణరెడ్డి

గాలివీడు : మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో కుడుముల వంశస్తుల దేవరెడ్డు మృతి చెందింది. దేవరెడ్డుకు సంప్రదాయబద్ధంగా కుడుముల వంశస్తులు, బంధువులు, ఆత్మీయుల మధ్య ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి దేవరెడ్డుకు నివాళులర్పించారు.

చెత్త తొలగింపు


పెనగలూరు: మండల కేంద్రమైన పెనగలూరు అరుంధతివాడ సమీపంలో ప్లాస్టిక్ వస్తువులు, చెత్తను జేసీబీతో తొలగించినట్లు హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇటీవల చెత్తను ప్రజలు అధికంగా వేయడంతో దుర్వాసన వస్తోందని కాలనీవాసులు చెప్పడంతో జేసీబీ, ట్రాక్టర్‌తో చెత్తను తొలగించి అక్కడ బ్లీచింగ్ చల్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ హరిప్రసాద్‌రెడ్డి, సెక్రటరీ సురేష్ పాల్గొన్నారు.

యువకులు వ్యాపార రంగాల్లో రాణించాలి


షాపును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు అర్బన్: యువకులు వాపార రంగాల్లో రాణించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆకాంక్షించారు. శనివారం పట్టణంలో వైఎస్సార్‌సీపీ అభిమాని సంధాన్ బ్యాటరీల షాపును కొరముట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు స్వశక్తితో ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్వర్‌బాషా, సీహెచ్ రమేష్, మండల నాగేంద్ర, శంకరయ్య, కరీముల్లా పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ


శ్రీనివాసరాజును పరామర్శిస్తున్న ఎంవీ రామచంద్రారెడ్డి

పుల్లంపేట: రెడ్డిపల్లి గురు స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరాజును పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి పరామర్శించారు. శ్రీనివాసరాజు అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ శనివారం రెడ్డిపల్లి గురు స్కూల్‌లో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బుదారపు నరేంద్ర, రమణారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నివాళి

నందలూరు: మండలంలోని ఇసుకపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ మాడపూరి వెంకటసుబ్బయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గొబ్బిళ్ల త్రినాథ్, అరిగెల సౌమిత్రి, ఉప సర్పంచ్ ఇబ్బూ, గుండు మల్లికార్జున రెడ్డి, హరిబాబు, మహబూబ్ బాషా, రమణ పాల్గొన్నారు.

సంస్కృతికి ప్రతిబింబం గౌరమ్మ వేడుక


భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి

రాజంపేట టౌన్: సంక్రాంతి సంప్రదాయాల సంస్కృతికి గొబ్బెమ్మ (గౌరమ్మ) వేడుక ప్రతిబింబమని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లె వడ్డిపల్లెలో మందపల్లె ఉపసర్పంచ్ శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గొబ్బెమ్మ నిమజ్జన వేడుకలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ కాలం ఎంత మారుతున్నా సంక్రాంతి సంప్రదాయాల్లో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. ఇలాంటి వేడుకల వలన ప్రజల్లో మరింత ఐక్యత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో ఐక్యత నెలకొన్నప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గొబ్బెమ్మ నిమజ్జన వేడుకలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని పాటలు పాడుతూ ముందుకు సాగారు. గొబ్బెమ్మ నిమజ్జన వేడుకను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే ప్రజలకు భోజనం వడ్డించారు.

సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి


దాతను అభినందిస్తున్న మానవతా సంస్థ సభ్యులు

రాయచోటి (జగదాంబసెంటర్) : సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మానవతా సంస్థ చైర్మన్ ఆరమాటి గంగిరెడ్డి, లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వ్యవస్థాపకుడు హరినాథరెడ్డి, అధ్యక్షుడు ఖాదర్‌బాషా పిలుపునిచ్చారు. శనివారం రాయచోటి పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో అధ్యక్షుడు ఖాదర్‌బాషా, సెక్రటరీ అంకం జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత సంస్థ ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థుల క్రీడా సామగ్రి కొరకు వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్‌రెడ్డి, జగదీష్ రూ.10 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వెంకటరమణ, కేంద్ర కమిటీ డైరెక్టర్ సహదేవరెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, కో చైర్మన్ షకీల్, రామ్మోహన్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

గోవింద స్వాముల తిరుమల పాదయాత్ర


తిరుమలకు వెళుతున్న గోవింద స్వాములు

సిద్దవటం: మండలంలోని మాధవరం 1,2,3 వార్డుల పంచాయతీకి చెందిన గోవింద మాలధారులు శనివారం తిరుమల పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి స్వామి వారికి పూజలు చేసి భక్తులు ఇరుముడి కట్టుకొని 14వ తిరుమల పాదయాత్ర చేపట్టారు. గురుస్వామి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గోవింద మాల ధరించి భక్తి శ్రద్ధలతో 41రోజు పూజలు చేసి తిరుమల పాదయాత్రగా బయలుదేరామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

బెల్టు షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

లక్కిరెడ్డిపల్లి: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్టు షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు కోరారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ అనుమతి లేకుండా బెల్టు షాపులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. పర్యవేక్షించాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బెల్ట్ షాపుల యజమానులపై చర్యలు తీసుకోకపోతే ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెల్టు షాపుల వలన యువత మద్యానికి బానిసలవుతున్నారని తెలిపారు. బెల్టు షాపులు నిర్వహించకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు టీవీ సుదర్శన్, కె. ఓబులేశు, జగన్, బాబు, ఎం హరిబాబు, పి. అంజి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం


మాట్లాడుతున్న సీడీపీఓ సౌభాగ్యమ్మ

రైల్వేకోడూరు అర్బన్: మహిళా సాధికారతే లక్ష్యమని సీడీపీఓ సౌభాగ్యమ్మ అన్నారు. శనివారం గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారథి ఆధ్వర్యంలో ప్రపంచ నైపుణ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. లింగవివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ పూనుకోవాలన్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా అవలీలగా చేయగలరని, అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు దూసుకెళ్లగలరని అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

సంబేపల్లె : మండల పరిధిలోని గుట్టపల్లె గ్రామం అంకిరెడ్డిగారిపల్లెలో కొలువైన సీతా రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. శనివారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు చేశారు. భక్తులకు గ్రామంలోని నరసింహారెడ్డి ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేణుగోపాల్‌రెడ్డి, తులసిరెడ్డి, వి.వి ప్రతాప్‌రెడ్డి, రవీంద్రనాయుడు,పాల వెంకటరమణ పాల్గొన్నారు.

సస్యరక్షణతో మామిడిలో అధిక దిగుబడి


మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి పి. రవిచంద్రబాబు

సుండుపల్లి: సస్యరక్షణ చర్యలు చేపడితే మామిడిలో అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా ఉద్యానశాఖ అధికారి పి. రవిచంద్రబాబు అన్నారు. మండల పరిధిలోని ఈడిగపల్లి సమీపంలో మామిడి తోటల్లో మామిడి రైతులకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మామిడి పంటలో పూత, పిందె బాగా రావాలంటే మల్టీకే 10 గ్రాములు, బోరాన్ ఒక గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. పూత, పిందె సమయంలో వచ్చే పీడలు, తేనెమంచు పురుగు, పక్షికన్ను తెగులు, మసి, బూడిద తెగుళ్లను నివారించాలంటే రైతులు పూత మొగ్గ దశ, పచ్చి పూత దశతోపాటు నల్లపూత దశలో మందులను పిచికారి చేసుకోవాలని తెలిపారు. మండల ఉద్యానశాఖ అధికారి వనిత, శాస్త్రవేత్త శ్రీనివాసులు, సుండుపల్లి గ్రామ ఉద్యాన సహాయకులు మల్లికార్జున, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్


ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రూపానందరెడ్డి

రాయచోటి (జగదాంబసెంటర్) : మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి రాయచోటి మండల పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామాపురం: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాలివీటి సురేంద్రరెడ్డి, నాగిరెడ్డి, దేవదర్శన్‌రెడ్డి, రామకృష్ణగౌడ్, తుమ్మల ఓబులేసు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

తెలుగు జాతి గౌరవాన్ని చాటిన ఎన్టీఆర్

చిట్వేలి: తెలుగుజాతి గౌరవాన్ని నలు దిశలా చాటిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కొత్తబస్టాండ్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రాజీవ్ మిశ్రా కమిటీకి అభ్యంతరాలు తెలపండి

రామాపురం: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును సమగ్ర అధ్యయనం చేసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. రాజీవ్ మిశ్రా కమిటీకి మండలంలోని ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారు అభ్యంతరాలుంటే ఈ నెల 20న చిత్తూరులో జరిగే రాజీవ్ మిశ్రా కమిటీకి తెలపాలని అన్నమయ్య జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ కోరారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ఈ కమిటీ ఈనెల 20న చిత్తూరు జిల్లాలో పర్యటిస్తోందని, మండలం నుండే కాకుండా అన్నమయ్య జిల్లాలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు తమ అభ్యంతరాలను కమిటీకి తెలిపాలని కోరారు.

వైభవంగా గంధం మహోత్సవం


దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి

రాజంపేట టౌన్: పట్టణంలోని జానీబాషాపురంలో ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి గంధం మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత గంధంను ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గంధం మహోత్సవంలో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జానీబాషా సాహెబ్ గొప్ప సేవాతత్పరుడని కొనియాడారు. ఆయన మూడు ఎకరాల స్థలాన్ని జానీబాషాపురం వాసులకు ఉచితంగా ఇవ్వడం వల్లే ఇక్కడ గ్రామం ఏర్పడిందన్నారు. వైద్యం అందుబాటులో లేని సమయంలో జానీబాషా సాహెబ్ ఉచితంగా వైద్యం చేయడమే కాక ఆర్థిక సహాయం కూడా చేసేవారన్నారు. అలాంటి గొప్ప సేవాతత్పరుడి ఉరుసు మహోత్సవంలో తాను పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఉరుసులో కార్యక్రమాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉరుసు ఉత్సవ కమిటీ ప్రతినిధులు జాకీర్, రఫీ, జానీ, వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డిమాసి రమేష్‌నాయుడు, దండు గోపి, దాసరి పెంచలయ్య, జాహీద్ అలీ, మసూద్ పాల్గొన్నారు.

నేడు ఉరుసు

జానీబాషాపురంలోని దర్గా వద్ద ఆదివారం రాత్రి ఉరుసును ఘనంగా నిర్వహించనున్నారు. ఉరుసులో పెద్దఎత్తున ప్రజలు పాల్గొననున్నందున నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు.